మేలుకొలుపు

రచన: శ్రీ యామిజాల పద్మనాభస్వామి

ఏ విషయంలోనేనా సంకల్పాన్నిబట్టే ఫలం కలుగుతుంది. కనక వెట్టిమొర్రి ఆక్షేపాలకు అవకాశం ఇవ్వకుండా ప్రకృతితో సంబంధం ఉన్నంతవరకూ ఆరోగ్యాన్నీ, ఆయుష్కాన్నీ అపేక్షిస్తూ శాస్త్రాన్నీ, సంప్రదాయాన్నీ అనుసరించి ప్రవర్తించడం మానవధర్మం. భారతభూమి ధర్మ కర్మ క్షేత్రం కనుక ఆర్షేయమైన స్వల్ప సూత్రాన్నికూడా అతిథిని ఆదరించినట్టు ఆదరించడం, ఆచరించడం భారతీయుని విధి.

శాస్త్రమూ, సంప్రదాయమూ ఒకటి కాక పోవచ్చు. కాని దేనినీ కొట్టిపారవేయడానికి వీలు లేదు. కులక్రమంగా వచ్చేది సంప్రదాయం. దానిని పెద్దలు ఆచరించి చూపుతారు. అదే ఆచారం. ఆచారం అనగానే నిర్లక్ష్యంగా తడిగావంచా కట్టుకుని అలాగే ఆరవేసిన మడిసంచీ కట్టుకోడం అనీ, దగ్గరగావచ్చిన పసిపిల్లలను కూడా తాకకుండా అల్లంతదూరంలో ఉంటూ గావుకేకలుపెడుతూ 'ముట్టుకోబోకు ప్రక్కగా పోరా!, అని తాను ఎత్తత్తకాలువేసి తప్పించుకోడం అనీ మనకి ఒంటబట్టిపోయింది. అదీ ఆచారమే అనాలనిపిస్తుంది. 'పల్లెటూరి అంతా అనాచారమయం. అంటూ సాటూ లేదు. పేటలోకి వెళ్ళనానాడే మట్టిపట్టు కాళ్లేనా కడుక్కోకుండా అలాగే తడిసేస్తారు పిల్లలూ, పెద్దలూ కూడా. ఇదేమి నాగరికతోనమ్మా!' అంటారు. అది ఆచారమే. ఆచారానికి పర్యాయపదం 'మడి' అనేది 'చాలా చలామణి అవుతున్నది. 'మడి' మైలా తెలుసుమా ఏర్పింట' అని అంటారు. ఇదంతా 'పల్లాచూసిన గ్రామ్యధర్మంలో ఒక సనాతన సత్సంప్రదాయాన్ని పరంపరయా మన్నూస్తున్నదనిని బయపడుతుంది.

ప్రొద్దుదూరకముందే లేవడం, దంతధావనం చేసి, స్నానం చేసుకుని తిన్నగా తడిబట్టతోనే దేవుడున్నచోటికి వెళ్ళడం, అక్కడ ఆరవేసి ఉంచిన బట్ట కట్టుకోడం, దేవుడి పెట్టెకి ముందుపీటవేసుకుని, కూర్చుని మడిగా తెచ్చిన పీళ్ళపాత్రలద్గర ఉంచుకుని యథావిధిగా సంధ్యావందనం చేయడం గృహస్థుకి ప్రభాతకాలవిధి. ఇది ఒకసంప్రదాయం. అది ఎందుకు చెయ్యాలి? అనే ప్రశ్నకి సమాధానం నులువుగా చప్పలేము. చెప్పినా వినరూ ఒప్పుకోరు, నాగరికత బలిసిన యీ నవ్యదినాలలో.

యాగసంరక్షణ పేరుతో విశ్వామిత్ర మహాముని దశరథుని మెడలువంచి, భయపెట్టి ధూంధామ్మని వృత్యంచేసి రామణ్ణి—నిండా పదేళ్ళేనానిండని లేబ్రాయపు రామపిల్లవాణ్ణి—తన ఆశ్రమానికి కాపిడకని తీసుకుని వచ్చాడు. ఎండ కన్నెరగకుండా పగలెల్లా అంతఃపురాలలో, సాయంకాలంకాగానే ఏ పూలతోటలోనో లక్ష్మణుడితో కలిసి క్రీడాపరాయణుడై ఉంటూన్న వాడు రాముడు. కలగక కలగక కలిగినవాడు. మరిస్సీ పెద్దకొడుకు. వయసంతా చెల్లిపోయాక ముసలి దశరథుడు దైవప్రసాదంగా రామణ్ణి కన్నతండ్రి అయాడు. పువ్వుల్లో పెట్టి పెంచుకుంటున్నాడు.

అయ్యో, నా పసివాడు రాముడునిండా ఏడాదే లేళ్ళుతేనివాడు, రాక్షసులతో యుద్ధం చేయగలడా? అని బెంగపెట్టుకున్నాడు. అప్పుడే అన్నాడు.

'పూన శోడశవర్షో మే
రామో రాజీవలోచనః' అని

రాముడు రాజీవలోచనుడు. పద్దుపోగానే పద్మాలు ముకుళించుకుపోతాయి. పద్మాలవంటి కళ్ళుగల రాముడు పొద్దు పోయాక అట్టే సేపు మేలుకొని ఉండలేడు. రాక్షసులమాట రాత్రి చెలరేగుతుంది. మాగన్నుతో ఉండే రాముడు ఏమిటి చేస్తాడు? అదిగాక మానవులకు రాత్రివేళ నిద్ర సహజం. రాక్షసులు రాత్రించరులు. నిద్రమానుకుని వాళ్ళని వెదిరించాలంటే ధర్మామర్మీలు తీరినవాడై ఉండాలి. రాముడు అలాటిదిట్టకాదు. ఇంకా ఏదారేళ్ళు నిండనివాడు. రాత్రివేళ నిద్రకి ఆగలేడు — ఇది దశరథ వాగ్జాలం. కాని విశ్వామిత్రుడు 'నేనున్నాను అన్నీ చూసుకుంటాను. నీ కొడుకుమీద ఈగవాలనివ్వను' నాతో పంపించు, 'అన్నాడు. తప్పనిసరిగా పంపవలసి వచ్చింది. రామునితో వెంటను ఉండేవాడు లక్ష్మణుడు నీడలాగు. ఇద్దరున్నదమ్ములు పిగిలి పిట్టల్లా బయలుదేరిపోన్నారు. దశరథుడు అన్నంతా అయింది. ఒకరోటికి రాగానే రాముడు లక్ష్మణుడు ఆ రాత్రి చెట్లకిందనే నిద్రాముద్రితులై పోయారు. విశ్వామిత్రుడు అన్నీ తీరినవాడు. ఆ రాత్రంతా వారికి కాపున్నాడు. తెలతెలవారుతూంది.. తూర్పున అరుణరేఖ పొడగట్టింది. ఇంకా రాముడు లేవలేదు. నడవని నడవని వచ్చిన రాచకుమారుడు పాపం! అలసిపోయి బడలికతో ఆదమరిచి నిద్రిస్తున్నాడు.

లేవడమా? మానడమా? గాడీయుడు కొంతసేపు కొట్టుబిట్టాడాడు. దిక్కులన్నీ భల్లున తెల్లవారే సమయం అయింది. మరిజాలి మానలేకపోయాడు, విశ్వామిత్రుడు. అతి మృదువుగా మేలుకొల్పాడు రామచంద్రుణ్ణి.

''కౌసల్యా సుప్రజా రామా!
పూర్వా సంధ్యా ప్రవర్తతే
ఉత్తిష్ఠ నరశార్దూల!
కర్తవ్యం దైవ మాహ్నికమ్''

రామా నీతల్లి కౌసల్య అదృష్టవంతురాలు. నీవు ఎంతమంచి కొడుకువో తెలుసా? నీవంటి పుత్రరత్నాన్నికన్న ఆతల్లి, కౌమార్యపు కన్నతల్లులలో ఎన్ను దగినది. రే, పురుషోత్తమా! లే! నాయనా! అదిగో ప్రభాతం అయింది. ప్రాతఃకాలకృత్యాలు యథావిధిగా చెయ్యవలసిఉన్నది. లే! రామా....!

ఈ మేలుకొలుపు ఎంతముద్దుగా ఉన్నదో అంత గంభీరమూ, గణనీయమూ అయిన పొద్దు టికగాకూడా ఉన్నది.

సూర్యుడు ఉదయించబోతున్నాడు. ఇంకా నిద్రిస్తున్నావా? సూర్యోదయం కాకముందే లేవాలి! ఆహ్నికకృత్యాలు, స్నానసంధ్యావందనాదులు నిర్వర్తించాలి.

'అహరహ స్సంధ్యాము పాసీత!—అనేవిధివాక్యం నిరర్థకమేదూ! పశిమ్మడు కులగురువు ఉపదేశం ఎప్పుడూఅనలేదా నీతో. అదీకాక నీవు దశరథుని పెద్దభార్య కన్నకొడుకువి. రేపు పట్టాభిషేకం చేసుకుని ధర్మసింహాసనాన్ని అధిష్ఠించి ప్రజలను వర్ణాశ్రమాచారాలు తప్పకుండా పరిపాలించేవాడవు. నీవే సంప్రదాయాన్ని ఉల్లంఘిస్తే, నీ ఏలుబడిలో ప్రజలు ఎలా ప్రవర్తిస్తారు?

'యథా రాజా తథా ప్రజాః'

నీవు నిక్కుతూ, నీలుగుతూ జాముప్రొద్దు ఎక్కాక పడకమంచంమీంచి లేస్తే, నీ ప్రజలు రెండుజాములయాక లేస్తారు. తప్పా? విధివత్తుగా చేయవలసే దైవోపాసన చెయ్యడం ఎవ్వుడు? లే! రామా!

మీ అమ్మ కౌసల్యాదేవి కులధర్మాలు సక్కగా నిర్వర్తించే మహారాజఇంటోల్లోపుట్టి ప్రత్యక్ష దైవమైన సూర్యునివంశంలో కోడలుగా కాలుపెట్టిన గేస్తురాలు. ధర్మమూర్తి అనిపించుకున్న దశరథుని యిల్లాలు. అలాటి ఉత్తమ గృహస్థురాలు నోములపంటగా పుట్టిన కొడుకువి నీవు. పాటివారిలో సీతల్కి సత్సంప్రదాయజ్ఞుడై నకొడుకనిన కన్నదనికీర్తి రావాలిదూ! లే!

శ్రౌత స్మార్త విధులు అన్నీ రాక్షసులంపల్ల తలకిందు - లయిపోయాయి. ఎక్కడచూసినారాక్షసులు స్వైరవిహారంచేస్తూ ఆహ్నికకృత్యాలే కాదు యజ్ఞయాగాదులను కూడా ధ్వంసంచేస్తున్నవు పాడుకాలం వచ్చింది. వారిని దగ్ధంచేసి శ్రౌతస్మార్త క్రియాకలాపాన్ని నిలబెట్టడానికి అవతరించిన పురుషోత్తమా! రామా! లేవోయా!

రాముడుకూడా సంధ్యావందనం చెయ్యాలా? అంటే—చెయ్యాలి. సంధ్యావందనంమాట అలా ఉంచుదాము. సంప్రదాయం చూదాము.

ప్రొద్దున్న పెందలకడలేచి కాలకృత్యాలు తీర్చుకోగానే స్నానంచేస్తే సంధ్యావందనంమాట అలా ఉండగా శరీరశుద్ధి ముందు కలిగి మనస్సు హాయిగా ఉంటుంది. చిరరా, బాదరా లేకుండా మనస్సు హెచ్చరికగాఉంటే ఒక పదినిమిషాలపాటు సంధ్యావందనంకాకపోతే యింకోవందసం, అదికి యిష్టమైనవిధంగా కళ్ళుమూసుకుని ప్రశాంతంగా మనస్సులో ఏదో ధ్యానిస్తూ ఉండడానికి ఏమి వచ్చింది? అలాదేస్తే వచ్చేదాని ఏమీ లేదుకదా? స్నానం పెందలకడనే చెయ్యడం మూలాన ఆరోగ్యం. దానితో మనః ప్రసన్నత కలుగుతుంది. ఏ మతంవారైనా దీనిని కాదనలేరు. ప్రార్థన అనేది సర్వగతమైనదనిపిస్తుంది. కాని ఆనాటి సంప్రదాయం ఏమిటి అనేవిషయం దానికి మంచి పుస్తకాలేదు. విశ్వామిత్రుడుండిపోయి యజ్ఞంచెయ్యాలి? ఆనాడు మానవుడు ఏమైనా అడ్డు ప్రశ్న వేస్తే వచ్చే ఫలితం ఏమీ లేదు. కొన్ని ఆయా ఆశ్రమధర్మాలను అనుసరించి సంప్రదాయాలయి చెల్లుబడిఅయిపోతాయి.

ఈ నాడు చాలామంది ఉదయకాలంలో పడక నించి లేచేముందు కాంతారత్నం అందించే వేడి వేడి కాఫీ కషాయం మాగన్నుతోనే అందుకుని కాలకూటం మింగినట్టు అంగిటిలో పోసుకుని మింగితేగాని లేవడివారు ఉంటారు. ఇదేమిటంటే—ఇదో సంప్రదాయం అంటారు. వారిని కాదంటే వారు.

నేను కాలేజీలో చదువుకుంటూన్న కాలంలో పూరిగంటి నరసింహం అనే సీనియర్ విద్యార్థి ఒకాయన మాతోపాటు కాలేజికి కలిసివస్తున్న గదులలోనే నివసిస్తూ ఉండేవాడు. ఆయన ఎప్పుడూ ఎనిమిదిగంటలకిముందు లేవిన్నపాపాన పోలేదు. అప్పటికప్పుడు 'ఆదరాబాదరాగా పళ్ళు తోముకుని మూడేమూడువేరల నీళ్ళు ఒంటి మీద పోసుకుని సూర్యుడికి ఎదురునానిల్చి ఒక నమస్కారబాణం వదిలేవాడు. చరుచరా గదిలోకి వెళ్ళి పాడిబట్టలు కట్టుకొని సత్రానికి మాతోనే బయలుదేరేవాడు. అతని వాలకందూసి నా సహాధ్యాయి రాచకొండ సూర్యనారాయణ—

'తొమ్మిదిగంటలయినాపూరిగంటి నరసింహం ప్రాతస్స్నానం మానడుసుమా' అనేవారికి ఏ సాధ్యాయులంతా నవ్వేవారు. వారితోపాటు నరసింహంకూడా మందహాసంచేసేవాడు. దారిలో నడుస్తూ—

స్వామిగారూ! నాకంటే మీరందరూ ముందే లేచినా సత్రానికి నాకంటెముందు వెళ్ళలేదుగా? నేను ఎనిమిదిగంటలకు లేస్తే ఏం, తొమ్మిదిగంటలకి లేస్తే ఏం—అని అనేవాడు. చిర్చి ఏ లోకాన ఉన్నాడో ఫాసం! ఆ అమాయకుడు. తాన్ తరుచుగా వాల్మీకంనుంచి పైనుపహరించిన శ్లోకం చదువుతూవుండేవాడు.

ఆ శ్లోకానికి ఆయనకి అర్థం తెలియదా? సంధ్యావందనం చెయ్యకుండా ఏనాడూ భోజనానికి వచ్చేవాడు కాదు. నేనూ ఆయనను లేపి—

'నరసింహంగారూ!

పూర్వసంధ్య - అతి కమించింది. భోజనసంధ్యాసమయానికి వేళ అవుతూంది.

'ఉత్తిష్ఠ నరశార్దూల!

కర్తవ్యం దైవదికం—' అనేరాణ్ణి, నవ్వుతూ లేచి చిటికేసే ఆవులించి 'నాపాటం నాకే అప్పగిస్తున్నావా?' అని అనేవాడు.

ఆయన సంస్కృత కళాశాలలో చదువు అయిపోయేవరకూ నేనూ ఉన్నానంటే అయనతో. కాని ఒకనాడేనా ప్రభాతకాలంలో నరసింహంగారు నిద్రలేవడం నాగుర్తులో లేదు.

అభ్యాసమహిమ అలా వుంటుంది. విశ్వామిత్రుడు నరశార్దూలుణ్ణి రాముణ్ణి మేలుకొలిపేదుంటే 'ఏదో నివరీతార్థంతియకుండా 'సాధ్యి'గా విమర్శించి చూసుకుంటే ఆ మేలుకొలుపు మానవజాతికంతకీ తగిలేదే అని నా మనసు.

త్రిసంధ్యలూ, అహ్నికకృత్యాలు నిర్వర్తించాలని ఆ మేలుకొలుపు ధ్వనిస్తూంది. పూర్వసంధ్య మీరిపోకుండానే నిద్రనుంచి లేవాలి. అది ధర్మశాసనం.

ప్రత్యూషవనాంకురాలు సొకగానే ప్రవరుడు నిద్రనుంచి లేవేడాడు పెద్దనగారి మనుచరిత్ర చెప్తూంది. అక్కడ ప్రవరుణ్ణి రోజూ ఎవరు మేలుకొలుపులు పాడి లేపుతున్నారు? అటొక అలవాటు. మానవుడు పుట్టుకతోనే అన్ని గుణాలూ మూటకట్టుకుని పస్తాడా? కాదు. సత్సంగం, సంప్రదాయం మానవుణ్ణి మంచికో చెడ్డకో తీసుకుని పోతుంది. ఇంట్లో తల్లిదండ్రులు అలవాట్లు పిల్లలకి వచ్చన్నా అబ్బుతాయి. ఆ తరువాత ఉపదేశాలు, శాస్త్రాలున్నూ. ఆహ్నికకృత్యాలు ఎందుకు చెయ్యాలని ప్రశ్నవేయవచ్చు. దానికి సమాధానం మన ప్రాచీనఋషులే చెప్పి ఉన్నారు.

'ఉద్యంతం అస్తం యంతం ఆదిత్య మభిధ్యాయన్. కుర్వన్ బ్రాహ్మణో విద్వాన్ సకలం భద్ర మశ్నుతే'—

ఉదయిస్తూన్నప్పుడు, అస్తమిస్తున్నప్పుడు ఆదిత్యోపాసనచేసి ఆహ్నికకృత్యాలు సక్రమంగా నిర్వర్తిస్తే సమస్తశుభాలూ పొందుతాడు. ఉదయిస్తూన్న సూర్యుణ్ణి ధ్యానించడం ఎలా—అంత ప్రాధాన్యం లేస్తే? కనక వేగుజాముకనే లేవాలన్నమాట. సాయంసంధ్యాసమయంలో ఆదిత్యుణ్ణి ఉపాసిస్తే అది రుద్రుణ్ణి ఆరాధించినట్టవుతుంది. ఆ ఉపాసనకి రుద్రుడు ప్రసన్నుడై శుభఫలాలు ఇస్తాడు. కనక ఉదయాస్తమయకాలాలలో యథావిధిగా చేయవలసే ఆదిత్యారాధన చేయా లన్నమాట. ఆరాధన వెట్టి చాకిరిగా చేసినప్పుడు ఫలమూ దానిని అనుసరించే వస్తుంది.

'భావనా యాదృశీ యత్ర
సిద్ధిర్భవతి తాదృశీ'—



"గుడి గోపురం" —సి. భోజరాజు

ప్రాంతీయ సాహిత్యాలు:

అస్సామీ సాహిత్యం

ప్రపంచయము అసామీ భాష హిందువర్తమాన భాషా కుటుంబంలోనిది. ఒరియా, ఎంగ్లీ భాషలవలె, అసామీ మాతృ ప్రాచ్య—అపభ్రంశము నుంచి ఉద్భవించింది. పద్నాలుగో శతాబ్దిలో ప్రధమంగా, సామంతులూ పోషించిన అసామీ సాహిత్యం నిర్జీవిల్లింది. ఆ శతాబ్దిలో 'మాధవ కందలి' సంస్కృత రామాయణాన్ని అసామీ భాషలో అనువదించిన మహాకవి.

పదిహేనో శతాబ్దిలో శంకరదేవుడు వైష్ణవ ధర్మ ప్రచారం చేసినాడు. వైష్ణవ ధర్మోద్యమంతో అసామీయ సాహిత్యాభివృద్ధి కలిగింది. శంకరదేవుని ఆత్మయతాప్రభావం అసామీయ సంస్కృతిపై అదిమం. 15, 16 శతాబ్దాలలో

రచన:

శ్రీ కృత్తివాసతీర్థులు

భక్త కవులవల్ల అనేక రీతుల్లో సాహిత్యసృష్టి జరిగింది. మహా పౌరాణిక రామాయణ భాగవతులపరాధాలకు అనువాదాలూ అనుకరణలూ వచ్చాయి. బరగీత్, అంకియనాట్ అనే నుత ధార్మిక గేయాలూ, నాటకాలూ వచ్చాయి.

17వ శతాబ్దిలో బ్రహ్మపుత్రరాజపోషణక్రింద ఇతిహాసిక సాహిత్యం వికాసం పొందింది. ఆనాటి చారిత్రక రచనను 'బురంజీ' అని అంటారు. అనంతరం వైష్ణవభక్త జీవితగాథలు సాహిత్యకథనుస్తూపులైనాయి. వాటిని 'చరితపుథి' అంటారు.

ఆధునిక యుగం

పద్దెనిమిదో శతాబ్దాంతమూ, పంధొమ్మిదో శతాబ్ది ఆదీ, అసామీయ చరిత్రలో అంధయుగాలు. 1827 లో బ్రిటిష్ వారు అస్సాముపై తమ సామ్రాజ్యంలో కలుపుకొన్నారు. 1836లో అమెరికన్ బాప్టిస్ట్ ధర్మ ప్రచారకులు అస్సాం వచ్చి, గ్రంథ ప్రచురణ కోసం ముద్రాయంత్రాన్నికూడా పట్టుకొని వచ్చారు. 1846లో అమెరికన్ మిషనరీలు శివసాగర్ నుండి 'అరుణోదయ' ఎత్రిక ప్రచురించారు. అసామీ భాషలో పాఠ్యగ్రంథాలు అచ్చువేశారు.

అయితే, చెప్పుకో తగిన సాహిత్యమంటూ ఇరవయ్యో శతాబ్దారంభంలో వచ్చింది. కలకత్తా కళాశాలల్లో పాశ్చాత్య విద్య అభ్యసిస్తున్న చంద్రకుమార్ అగర్వాలా, లక్ష్మీనాథ బెజబరువా, హేమచంద్రగోస్వామి, పద్మనాథగోహాయిన్ బారువా ప్రభృతులు 1889లో 'జోనాకి' అనే (అగ్నికిటుకు) పత్రిక పెట్టినారు. యువ రచయితలందరూ అసామీయ సారస్వతోద్యోగానికి కలిగినారు. సువిలు, నాటకాలూ, ఐతిహాసిక రచనలు, జానపద గేయ సారస్వతమూ, విధానకులూ వారు విరివిగా రచించారు.

కాల్పనిక భావోద్యమం: (రొమాంటిక్ ఉద్యమం)

ఆ యువ కవులకు ప్రధానంగా భావోద్దీపనం ఆంగ్లసాహిత్యంవల్ల కలిగింది. ప్రణయ సౌందర్యాలను కావ్య వస్తువులుగా స్వీకరించి కవులందరూ భావగీతా లల్లినారు. వారిలో లక్ష్మీనాథబెజబారువా సర్వతోముఖ ప్రజ్ఞాశాలి. ఆయన మహాకవి. ఆయన చేతుల్లో అసామీ కవితా సంప్రదాయ శృంఖలాముక్తమయింది. నవ్య సాహిత్య ప్రక్రియలూ, సూక్ష్మ శిల్ప విన్యాసాన్నీ సాహిత్యంలో ప్రవేశపెట్టినాడు బారువా. దేశభక్తి పూరితంగా 'అమార్ జన్మభూమి' 'మోర్ దేశ్', 'ఆసాం సంగీత్', 'బీన్‌బరగీ' వంటి రచనలుచేసి, అసామీయ పురావైభవాన్ని, సంస్కృతిని ఉత్సవం చేసినాడు. దేశభక్తుడే కవితాకాంత భర్తృవాలుడు కవిత్వం చెప్పి మిత్రమైన జాతీయ సంస్కృతీ వైభవాన్ని జాగరితము చేసినాడు. చంద్రకుమార అగర్వాలా 'ప్రతిమా' 'బీన్‌బరగీ' (వేణుగీత) అనే ఖండకావ్యాలు సాగుగా రచించాడు. ఆయన్ని ప్రేమతత్వవేత్త అయిన ఆగస్టు కాంటే ప్రభావం, వైష్ణవీయ మానవసేవా భావమూ ప్రకటించాయి. దుర్గేశ్వర్‌శర్మ, నీల్‌మనిపుకన్ అనే కవులిద్దరూ ఆధ్యాత్మిక భావ ప్రధానులు. నీలమణి కవితలో అనుభూతి కన్న భావపుష్టి అధికం. ఆయనకున్న సౌందర్య తృష్ణ 'మానస' (ఏజ్ఞాన మయ సౌందర్యం) అన్న కావ్యంలో గోచరిస్తుంది. 'సాధని'లో ఆపార సౌందర్యాన్వేషణ కథావస్తువు. 1942లో నీలమణి ఆగస్టు విప్లవంలో కారాగార బద్ధుడైనాడు. ఆయన అనుభూతులు 'జంజరీ' (శృంఖలాలు) అన్న కావ్యంలో నిబద్ధమైనాయి.

హితేశ్వర్‌బారువా ఆంగ్ల కవీశ్వరుల వల్ల ప్రభావితుడై, బ్లాంక్ ఛందస్సు సానెట్, విషాద కావ్యం అనేవి సాహిత్యంలో ప్రవేశపెట్టినాడు. బహోము చరిత్ర నుండి కథావస్తువు స్వీకరించి 'కాంతాపూర్ ధ్వంస్', 'యుద్ధక్షేత్రేర్ బహోరమణి' అనే చారిత్రక కావ్యాలు రచించాడు. ఆయన దేశభక్తితో చెప్పిన పద్య పంక్తులు అసామీ భాషలో నానుడులైనాయి.

''మాతృ దేశ స్వాతంత్ర్యానికి
రణరంగంలో యుద్ధం చేస్తూ
అనుపల నెవ్వడు అర్పిస్తాడో
అంతంలో అతనికి నిశ్రేయసం.
అతనికి మృత్యువు శాశ్వత శాంతి.
జగన్మాత అంకంలో అతడు పూర్ణుడు.
అతనికి అగ్నియో చల్లని వెన్నెల
మృణ్మయ తల్పమో సుమశయ్య
తనువుపై బడు నిశిత శూలములు
ఆతని పాలిట జడులై కురిసెడి పిరులు.''

ఆయుగంలో అంబికాగిరి రాయచౌదరీ కవిగా గేయకవిగా, పత్రికా రచయితగా, రాజకీయాంధోళకారిగా, దేశాభిమానిగా ఖ్యాతిచెచ్చుకొన్నాడు. పది మాత్రలతో కూర్చిన పద్య పంక్తుల్లో తుల లేని సౌకుమార్యం కోమల మధుర సంగీతం జాలువారుతుంది. 'తుమి' (నీవు) అన్న కావ్యంలో సౌందర్యాలోకంకథావస్తువు. ఆకావ్యం ఇంద్రియ విషయ లాలసాతిత భావ చిత్రణంతో ఉట్టిపడుతున్నది.

ప్రముఖ కవి కులంలో నాడు రఘునాథచౌదరీ. ఆయన ఎక్కువగను కావ్యమ్ములుగా చేయడంవల్ల 'విహగీకవి' అని ఆయనకు ఉపనామం వచ్చింది. ఆయన ప్రథమ కవితాసముచ్చయం 'పదరీ' (ప్రియురాలు). 'పేతకి' కావ్యంలో విహంగ సమాసం వల్ల పుడమికి నూతన జన్మగా కవి భావిస్తాడు. నిరుపాధికాసంపదం అనుభవిస్తాడు. ఆయన ప్రకృతి వర్ణనలో కాళిదాస ప్రభావం గోచరిస్తుంది.

రుతీంద్రనాథ దుయరా వసిష్ఠాశ్రమ రచించాడు. సాహిత్య అకాడెమీ అవార్డు కావ్యానికి హరిలోషిరం ఇచ్చింది. ఆయన వల్ల అసామీయ కవిత శబ్ద సమృద్ధితో, భందో లావణ్యంలో, రుచిర స్వచ్ఛ నిసర్గ భావ చిత్రణతో సుసంపన్నమైంది. రబ్బలకాంతబర్కాకవి రచించిన కావ్యాలు విహగ ప్రణయ మాధుర్యం నిలిపితాలు. దేవకాంత పని రాబర్ట్ బ్రౌనింగ్ కవితలవలె నాటకీయ ఆధ్యాత్మిక స్వగతాలు మానవతా ప్రణయం పాడినాడు.

ఇందేశ్వర్ పుయోగి, పీరంచంద్రబారువా, ప్రసన్నబాల్ చౌధురీలు చేతిలు చేతిలున్నైన కవులు. కవితలో భావైక్యాన్నీ గోచరిస్తుంది.

ఈ ఆర్ద్ర ఆత్మతో మహిళా రచయితలు సాహిత్య వ్యాసంగమును పూనుకొన్నారు. నళిని బాలాదేవి లతి ప్రసిద్ధ. ఆమె మర్మయోగ కవయిత్రి. ఆమె సంధ్యా సంగీతం, స్వప్న సంగీతం తాయెత్తు, లనే కావ్యాలు రచించింది. ఆమె కావ్యాలు బాధాపిడుతు జీవకారుణ్య సంవిధితాలు ధర్మేశ్వరీ బాలువాని భక్తి కవయిత్రి. ఆమె కావ్యాలు పుల్‌కోరాయ్ (పూలపిట్ట), ప్రణార్ పరిక్ (ప్రాణస్ఫూర్తి) అనే రెండు సంపుటాలుగా వచ్చాయి.

యుద్ధానంతర కవిత్వం

గత ప్రపంచ సంగ్రామం దాకా అసామీయ కవిత్వంలోదివ్యప్రేమ, మానవీయప్రేమ, ప్రకృతి, దేశభక్తిస్ఫూర్తి ప్రధానకావ్య వస్తువులు. అప్పటినుంచీ తరుణ కవులు అధికంగా సోషలిస్టు, కమ్యూనిస్టు—సిద్ధాంతాల్లో ప్రవేశం సంపాదిస్తున్నారు. వారి కావ్యాల్లో ఎగుసు పరిహాసాలు, జీవిత కలలత సమకృతుల్లోమేళవించాయి. నవ్య జీవ వ్యక్తీకరణం ఆవశ్యకం కాగా, యువకవులు బరోపీయ ప్రతీకవాదుల కవితా సిద్ధాంత సంవిధానాల కోసం నిరీక్షించారు. ఆ కవులు నవ్య-సాంఘిక వ్యవస్థలో ఉదయించే శ్లిష్ట కావుక సమస్యలూ, మనసులో అంతర ఛైతన్యంలో భాసించే శ్లిష్ట గ్రంథులను వ్యక్తం చేశారు, అపరిచిత బాణీలో, శిల్ప వైత్రిలో నవ్య సమస్యం చెప్పారు. వారిలో మేలు వారువా అగ్రగణ్యుడు.

నవ్య కవిత్వోద్యమానికి ముఖ్యంగా 'రామదరువా' ఎంటి మానుప్రతుల వల్ల ప్రాణ లభించింది. నవ్య కవుల రచనలో ఎగలా ముఖంగా ప్రకటితమైనవి.

రూపకము

అసామీయ భాషలో పాశ్చాత్య నాటక రీతిలో జత్పతులో ఆదిలో నాటక రచన చేసినవారు, గుణాభిరాంబారువా, హేమచంద్రబారువా, మధురాం బాన్లోనాయ్ ప్రభృతులు. అయితే పశ్చిమమును నిర్మాణ శిల్పం లక్ష్మీనాథ్ బెజబారువా, పద్మనాథ గోహాయిన్‌బారువాల వల్ల లభరిలించింది నాటక సాహిత్యంలో. గోహాయిన్ బారువా రచించిన 'నాబీబువా' (గ్రామకరణము) అన్న ప్రహసనం ప్రసిద్ధం. చంద్రధరబారువా పాతాళ నాటకర్తి. పద్మతేజ మహంతి 'బీయ సంధ్యయి' 'కుకరీకుర్‌అధిమంగిల్' రచించాడు. అని బాగా పేరు తెచ్చుకొన్నవి. ఆ నాటకాల్లో ఖలిపుత్తం, సంభాషణలు, హాస్యం రస్యంగా ఉండడం చేత మహంతికి పేరు నిలిచింది. అతుల చంద్రబోతాతక డజను పౌరాణిక రూపకాలు రచించాడు. అవన్నీ రంగనుకూలాలు. వంగీయుల మీద అసామీయుల సాహిత్య సృష్టికై ఆధారపడవలసిన అవసరత లేదని లేచింది. చంద్రకాంత పూరన్, ప్రవీణపూరన్, సురేంద్రదాస్ సైకియా నవ్యనాత్మక చారిత్రక నాటక కర్తలుగా పేరు తెచ్చుకొన్నారు. అధునిక అసామీయ నాటక చరిత్రలో, రంగమందిరంలోనూ జ్యోతిప్రసాద్ అగర్వాలా విగ్రహ భావితంబు.

నవల, కథానిక రచనలు

రజనీకాంత బార్డాలాయి ఇతిహాసిక నవలా కర్తయిత. 'మనోపతి', 'రామాయణిరీ' అన్న నవలల్లో ఇతిహాసం ప్రణయం సమాయిస్తుంటాడు. స్కాట్, ఎంటెంగ్రంథుల ప్రభావం ఆయన మీద అధికం. గోహాయిన్‌బారువా రచించిన, 'లహరీ', 'భానుమతి' కేవలం చారిత్రక నవలలు కావు. ద్వీపనంద్ర తాలూక్‌దార్, దండినాథ చరిత్ర, నవలల్లో గాంధేయ—భావాలు చిత్రితమైనాయి, ముఖ్యంగా 'ఆదర్శపాలం' అన్న ప్రసిద్ధ నవలలో నవలా రచనలో నవ్య ధోరణులు వచ్చాయి. పురాతన కాల్పనిక భావోద్వేగత నుంచీ నవలలు వాస్తవికంగా, మనో విశ్లేషణాత్మకంగా, సామాజిక మూల్య నిర్ణయాత్మకంగా పరిణతి చెందినవి. హిట్‌ఫీల్డ్ రచించిన యుగమానవుడు అద్వయనాథ శర్మ కృత 'జీవనాధ్యాయత్రయా' చంద్రకాంత రచించిన 'పైడినాగలి' మహంతి కృత 'కృషిక వంతతి'న్నీ సామాజిక ద్యయన ప్రముఖమైన నవలలు. వీరేంద్రకుమార్ 'రాజమార్గపు పిలుపు' అన్న నవలలో విప్లవకారి యువక జీవితం రూపించినాడు.

లక్ష్మీనాథశర్మ అత్యంతమూ ఆధునిక దొరణిలో కథానికలు రచించినాడు. బెజబారువా కథలు జీవిత శకలాలు. నగేంద్రనారాయణ చౌదరీ, త్రైలోక్యనాథగోస్వామి కథల్లో గాఢ సామాజిక చైతన్యం గోచరిస్తుంది.

ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం సాహిత్యంలో విశేషంగా మార్పు వచ్చింది. ఆనాటి కథానిక తీసుకున్న సమస్యలు మధ్యమ తరగతివీ, కార్మిక కర్షకులవీ. అబ్దుల్ మాలిక్ సామాన్య కథావస్తు నిర్మాణం వల్ల, ఉల్లాస నాయకమైన శయ్యువల్ల విశేషఖ్యాతి పొందినాడు. జోగేష్‌దాస్, వీరేంద్రకుమార్, హేమెన్‌బార్గోహైన్, బభేంద్రనాథసైకియా ప్రభృతులు, రక్షిమ, వైవిధ్యమున్నూ ఆధునిక కథానికకు కూర్చినారు.

వచన రచనలో జనీకాంతకాతి మహాన్నైదు స్వయము, విస్తృత విజ్ఞానమూ చూపినాడు. విద్యుత్పూర్ణమూ, అధికారికము విశదాలంకార సంపాదకమైన శైలిలో భాషా సాహిత్య వ్యాసాలు రచించినాడు. సూర్యకుమార భూయాన్ ఇతిహాసంలో గవేషణచేసి గొప్పరచనలు చేసినాడు. లక్ష్మీనాథబెజబారువా, సకులచంద్ర భూయాన్ ప్రభృతులు అసామీయ సంస్కృతి, జానపద జీవితంలో అభిరుచి చూపి జానపదగేయాలూ, గాథలూ సంతరించినారు. ఇటీవల కొద్దేళ్ళనుంచీ అసామీ భాషలో ఇతిహాసిక సాంస్కృతిక విషయ సంబంధమైన అమూల్య రమణీయ రచనలు వస్తున్నవి. గత అర్ధ శతాబ్దాంతంలో అపరిమిత సాహితీ కృషి దైవిధ్యం వల్ల, అసామీయ సాహిత్య సంప్రదాయాల్లో భవిష్యత్తుతో పూర్ణ సంస్కృతీ ఏకాన్ పారంపర్య హేతువైన బీజమున్నదనీ అసామీయుల దృఢ విశ్వాసం. అబ్దుల్‌మాలిక్ సవ్యయద్ కావ్య పంక్తులతో ఈ వ్యాసం ముగింపు చేస్తున్నాను.

'లాంబ, జారిజదల్ భవిష్యతర్ ఉత్తరాధికారి!
జారిజ లజవి హాతత
గంగోదకర్ సితుగ శాంతియనీ
తారే ఏనులరే ఆజిర ఆమర పరిసరు
కాశివనాథుణ్ణ పేలాన్! అరు ఏనలు సచి దిమ
నతరగ ఉర్వర క్షేత్రతల!
స్వదిని శాయలా హాజ!
అంజలిచేసి నూరాన సేవిన వల్ల ఉర్వర క్షేత్రంలో స్వదిని శ్యామల అవుతుంది.

టాజ్‌మహల్
గ్రూప్ హోటల్సు
(శాకాహార బోర్డింగు, లాడ్జింగు, రెస్టారెంట్)
సికింద్రాబాద్ అండ్ హైదరాబాద్
మేనేజిమెంట్
తమ మిత